

లోకేశ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పరామర్శ

జఫర్‌గఢ్, జూన్ 19 : మండలంలోని ఉప్పుగల్లుకు చెందిన వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య కుమారుడు కొడారి లోకేశ్ ఇటీవల మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సోమవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. లోకేశ్ ఫ్లెక్సీకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కనుకయ్య కుటుంబ సభ్యులతో శ్రీహరి మాట్లాడి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆ కార్యక్రమంలో సర్పంచ్ గాదెపాక సువర్ణ, సొసైటీ చైర్మన్ కర్ణాకర్‌రావు, మాజీ ఎంపీపీ గాదెపాక అయోధ్య, బీఆర్‌ఎస్ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## 24న మండల సర్వసభ్య సమావేశం

లింగాలఘనపురం, జూన్ 19 : మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశపు హాలులో ఈనెల 24న మండల సర్వసభ్యసమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మల్లికార్జున్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎంపీపీ చిట్లజయశ్రీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి హాజరవుతున్నారన్నారు. ఈ సమావేశానికి అధికారులు పూర్తి నివేదికలతో హాజరుకావాలన్నారు. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీల అధ్యక్షులు హాజరుకావాలని కోరారు.

## నేడు తరిగొప్పలకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

తరిగొప్పుల, జూన్ 19 : జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మంగళవారం మండల కేంద్రానికి వస్తున్నారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని అక్కరాజుపల్లిలో బస్టాండ్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేస్తారని తెలిపారు. అనంతరం మన ఊరు–మనబడి కార్యక్రమం నిర్వహిస్తారని జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎంపీపీ, జడ్పీటీసీతోపాటు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్, డైరెక్టర్లు హాజరు కావాలని ఆయన కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త మధుశేఖర్

## ఎరువులు మోతాదులో వాడాలి

నర్మెట, జూన్ 19: పంటల సాగులో ఎరువులను మోతాదులో వాడాలని, లేకుంటే భూసారం దెబ్బతింటుందని యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ ఏరువాక కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త మధుశేఖర్ అన్నారు. మండలంలోని మల్కపేటలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో సేంద్రియ వ్యవసాయంపై సోమవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మధుశేఖర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగం సంక్షోభం నుంచి బయటపడాలంటే సేంద్రియ వ్యవసాయమే ఏకైక మార్గమని అన్నారు. ఈ క్రమంలో సారవంతమైన కమతాలుగా ఏర్పాటు చేసుకోవాలని రైతులకు సూచించారు. రసాయనాలు అధికంగా వినియోగిస్తే రాబోయే రోజుల్లో పంటల దిగుబడి సరిగా ఉండదన్నారు. సేంద్రియ వ్యవసాయానికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ రజిత, ఏవో సంతోషి, సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు ధరావత్ రమేశ్, సేవాలాల్ నాయకులు ధరావత్ శంకర్, బానోత్ సురేశ్, సుమన్, రామన్న, ఉపసర్పంచ్ బాల్‌సింగ్, అశోక్, సురేశ్, ప్రవీణ్, లాలు పాల్గొన్నారు.

## గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

దేవరుప్పుల, జూన్ 19 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి పూజ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ బస్వ సావిత్రి, సర్పంచ్ ఈదునూరి రమాదేవి, ఎంపీటీసీ తోటకూరి రేణుక చేతుల మీదుగా వీటిని లబ్ధిదారులకు అందజేశారు. మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గర్భిణులు ఆరోగ్యంగా ఉండేలా, వారు ప్రసవించేలోపు రెండు సార్లు న్యూట్రిషన్ కిట్లను అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సూపర్‌వైజర్ భాగ్య, పల్లె దవఖాన వైద్యులు శ్రీలక్ష్మి, మనోజ్‌కుమార్, వెంకటలక్ష్మి, శిరీష, జస్సిక, అనూష, స్టాఫ్ నర్స్ సంధ్య, ఏఎన్‌ఎంలు సుజనా, సంపూర్ణ, దేవేంద్ర, ఇంద్రాణి, వసంత, సరిత, విజయ, భాగ్యమ్మ, రాజశేఖర్ పాల్గొన్నారు.




కొడకండ్లలోని పల్లెప్రకృతి వనం వద్ద ప్రజాప్రతినిధులు



గండిరామవరంలో మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు

# ఊరూరా హరితోత్సవం

- మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు
- బాధ్యతగా సంరక్షించాలని ప్రజలకు పిలుపు

నర్మెట, జూన్ 19: మొక్కలు నాటడంతోపాటు వాటిని సంరక్షించడం మనందరి బాధ్యతని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని బొమ్మకూర్, గండిరామవరం గ్రామాల్లో సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనతికాలంలోనే దేశంలోనే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుంచడంలో సీఎం కేసీఆర్ కృషి అభినందనీయమని అన్నారు. దేశ ప్రజలు తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిపై దృష్టి పెట్టారని అన్నారు. మన రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలులో లేవని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు బీఆర్‌ఎస్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. మరోసారి సీఎంగా కేసీఆర్ అధికారంలోకి వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బానోత్ శంకర్‌నాయక్, జాల శ్వేతాకిషన్, ఎంపీడీవో ఖాజనయిమొద్దీన్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, నాయకులు బావండ్లపల్లి రాజు, నీరేటి సుధాకర్, జినుక రవీందర్, గద్దల విజయ్, భిక్షపతి, గద్దల కిరణ్, ఎల్లయ్య పాల్గొన్నారు.

### పోలీస్‌స్టేషన్‌లో మొక్కలు నాటిన ఎస్సై

నర్మెటలోని పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ఎస్సై గైకాడి అనిల్‌కుమార్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు ఆలీ, వేణు, కానిస్టేబుళ్లు ప్రవీణ్, రమేశ్, వినోద్ పాల్గొన్నారు.

### బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : ప్రతి ఊరూ, వాడా హరితోత్సవం కావాలని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి అన్నారు. హరిత దినోత్సవం సందర్భంగా మండలంలోని ఇటికాలపల్లి, కొన్నె గ్రామాల్లో ఆయన పాల్గొన్నారు. రమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న హరితహారంతో గ్రామాలు పచ్చగా మారి కళకళలాడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బావండ్ల నాగజ్యోతీకృష్ణంరాజు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, దూడల కనకయ్య, సర్పంచ్ నాగిరెడ్డి రజితావెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ బియ్యా అశోక్ పాల్గొన్నారు. పడమటికేశ్వాపూర్‌లో జిల్లా సివిల్ సప్లయి అధికారి రోజారాణి, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ జిల్లా అధ్యక్షులు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, డీటీ శ్రీనివాస్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు చల్లా సక్కుబాయి, దూడల కనకయ్యగౌడ్, రమేశ్, పరమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



దేవరుప్పులలో మొక్కలు నాటుతున్న డీఎస్‌వో రోజారాణి

### లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : మండలంలోని నర్సరీల్లో 3 లక్షల మొక్కలు సిద్ధంగా ఉన్నాయని మండల స్పెషలాఫీసర్ లత తెలిపారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా 4500 మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వర్షాలు కురవగానే మండలంలో 4 లక్షల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జున్, సర్పంచ్ చాడ సుగుణ, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, అంగన్‌వాడీ టీచర్లు సరళాదేవి, ఎలేంద్ర, శాంతకుమారి, పాషాబేగం పాల్గొన్నారు.



కొన్నెలో మొక్కలు నాటుతున్న ఇర్రి రమణారెడ్డి

### దేవరుప్పులలో..

దేవరుప్పుల : మండల కేంద్రంలోని అనంతరామ రైస్ ఇండస్ట్రీస్‌లో జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ నేతృత్వంలో హరితోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్‌సప్లయ్ జిల్లా అధికారి రోజారాణి, డీఎం సంధ్యారాణి మొక్కలు నాటారు. ఇండస్ట్రీ ప్రాంగణంలో నీడనిచ్చే 50 మొక్కలను ప్రజాప్రతినిధులతో కలిసి నాటారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎంపీపీ బస్వ సావిత్రి, దేవరుప్పుల సర్పంచ్ ఈదునూరి రమాదేవి, ఎంపీటీసీ తోటకూరి రేణుక, గొల్లపల్లి సర్పంచ్ కోనేటి సుభాషిణి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, అనంతరామ రైస్ ఇండస్ట్రీస్ ఓనర్లు బుక్క రామయ్య, సత్యనారాయణ, శ్రీధర్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సెక్రటరీ మాశెట్టి అశోక్, కోశాధికారి మర్యాద వెంకన్న, దాస నర్సయ్య, గాదె శ్రీను, ఉప్పుల వేంకటేశ్, పసర్పంచ్ తోటకూరి దశరథ, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు లొడంగి వెంకన్న, తోటకూరి కిష్టయ్య, ఆర్ఐ రాజు, ప్రవీణ్ పాల్గొన్నారు.

### జనగామ రూరల్‌లో..

జనగామరూరల్ : ప్రతిఒక్కరూ మొక్కలు నాటడంతోటు సంరక్షించాలని ఎంపీపీ మేకల కళింగరాజు అన్నారు. సోమవారం శామీర్‌పేట, వడ్లకొండలో మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోనే హరితహారం చేపట్టడడంతో అడవుల విస్తీర్ణం పెరుగుతున్నదన్నారు. భావితరాలకు కాలుష్యరహిత సమాజాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వసంత, ఎంపీడీవో హసీం, సర్పంచ్‌లు బొల్లం శారద, తాండ్ర స్వరూప పాల్గొన్నారు.

### స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో, బాలికల హైస్కూల్‌లో సర్పంచ్ తాటికొండ సురేశ్‌కుమార్ మొక్కలు నాటారు. ఇప్పగూడెంలో జీపీ కార్యాలయం నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు ప్రజాప్రతినిధులు గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల, క్రీడా ప్రాంగణం, శ్మశాన వాటికలో జడ్పీటీసీ రవి, ఎంపీపీ రేఖా గట్టయ్య, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీధర్ స్వామి 200 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ హరితహారం చేపట్టారని తెలిపారు. దీంతో తెలంగాణలో అడవుల శాతం పెరిగిందని, గ్రామాల్లో పచ్చని వాతావరణం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల పరశరాములు, మార్కెట్ వైస్ చైర్మన్ చందర్‌రెడ్డి, రైతుబంధు సమితి సభ్యుడు తోట వెంకన్న, సొసైటీ డైరెక్టర్ చట్ల యాకయ్య, ప్రత్యేకాధికారులు ఏపీవో ప్రేమయ్య, ఏపీఎం కవిత, పంచాయతీ కార్యదర్శులు ఏదునూరి సత్యం, శ్రీకాంత్, ఎమ్మార్సీ గోరంట్ల యాదగిరి, పీఈటీ ప్రమోద్‌రెడ్డి పాల్గొన్నారు.

### కొడకండ్లలో..

కొడకండ్ల : మండల కేంద్రంలోని పల్లెప్రకృతి వనం వద్ద సర్పంచ్ పసునూరి మధుసూదన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. హరితహారంలో భాగంగా ప్రతిఒక్కరూ బాధ్యతగా ఐదు మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో రాంరెడ్డి, ఎంపీడీవో సురేంద్రనాయక్, మార్కెట్ డైరెక్టర్ కుందూరు అమరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ కుందూరు విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్ బోయిని రమేశ్ పాల్గొన్నారు.



వడ్లకొండలో మొక్క నాటుతున్న ఎంపీపీ కళింగరాజు



స్టేషన్‌ఘన్‌పూర్‌లో మొక్క నాటుతున్న సురేశ్‌కుమార్



కుందారంలో స్థానికులతో స్పెషలాఫీసర్ లత